# జారుడు మెట్లు

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి




నేనా ఊరికి చాలాకాలం తరువాత ఆఫీసు పని మీద వెళ్ళవలసి వచ్చింది. ఆ రోజంతా నా పనితోనే సరిపోయింది. ఆ సాయంత్రం నాకు ప్రసాదరావు జ్ఞాపకానికి వచ్చేడు. పన్నెండేళ్ళ క్రితం నేనా ఊరిలో పని చేస్తున్నప్పుడు వేరే ఆఫీసులో పనిచేస్తుండే ప్రసాదరావుతో పరిచయమైంది.

నేను నా కుటుంబంతో ఆ వీధిలోనే ఉంటుండే వాణ్ణి. ప్రసాదరావుది అందమైన కుటుంబం. అతడు కులాసా పురుషుడు. ఎప్పుడూ చతురోక్తులతో మాకు మంచి కంపెనీ ఇచ్చేవాడు. అతని భార్య చాలా నెమ్మదస్తురాలు. అందంగా, ఆరోగ్యంగా ఉండేది. బొద్దుగా, చక్కగా ఉండే ఇద్దరు పిల్లలతో వారి కుటుంబం చూడముచ్చటగా ఉండేది. నేను, నా భార్యా మా రెండేళ్ళ కొడుకుతో తరచు వాళ్ళింటికి వెళ్ళేవాళ్ళం.

అలా మా స్నేహం ఓ సంవత్సరం ఆరుమాసాలు సరదాగా సాగింది. హఠాత్తుగా నాకు విశాఖ జిల్లా నుంచి దూరంగా ఖమ్మం జిల్లాకు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు వచ్చి పోవాల్సి వచ్చింది. తరువాత ఓ ఆరు నెలలు మా మధ్యన ఉత్తరప్రత్యుత్తరాలు జరిగి, క్రమేపీ అవీ ఆగిపోయాయి. కొత్త ఊరిలో కొత్త పరిచయాలు, కొత్త స్నేహితులు ఏర్పడి తాపీగా ప్రసాదరావు జ్ఞాపకాలు మరుగున పడిపోయాయి. ఇన్ని సంవత్సరాలు వారి కుటుంబాన్ని మరచిపోయామనే చెప్పాలి.

ఇన్నేళ్ల తరువాత ఈ ఊరికి రాగానే మళ్ళీ నాకు ప్రసాదరావు గుర్తుకు వచ్చేడు. ఓ సారి పోయి కలుద్దామని బయలుదేరేను. అతని ఉద్యోగానికి ట్రాన్స్‌ఫర్ల బాధలేదు. ఆ సాయంత్రం యేడింటికి అతను అప్పుడుంటున్న వీధికి పోయి అతడింటిని గుర్తుకు తెచ్చుకుంటూ, ఆ ఇంటికి వెళ్ళేను. మునుపున్న పెంకుటిల్లు స్థానే ఓ మంచి డాబా ఇల్లు వెలసిందక్కడ. ప్రసాదరావు బాగా ఆర్జించినట్లున్నాడనుకున్నా. తలుపు తట్టగానే నల్లగా, అంత లావున్న ఓ ఆసామి వచ్చి తలుపు తెరిచాడు.

"ప్రసాదరావు గారిల్లే కదండీ?"

"ఒకప్పుడు గాని ఇప్పుడు కాదు. వారు అమ్మేసి పోతేనే నేను కొనుక్కున్నాను."

"అలాగా! మరి వారిప్పుడెక్కడండీ?"

"వారు మీకు బంధువులా?"

"కాదండి- కాని బంధువులు లాంటి స్నేహితులు. నేను చాలా సంవత్సరాలైంది వారిని కలసి."

"ఇలా లోపలికి రండి చెబుతాను."

అతణ్ణి అనుసరించి ఇంట్లోకి వెళ్ళేను. లోన హాలులో నన్నో కుర్చీలో కూర్చోమని చెప్పి నాకు ఎదురుగా మరో కుర్చీలో అతను కూర్చున్నాడు. నేనెక్కడ పని చేస్తున్నదీ నాకు ప్రసాదరావుకీ ఉన్న పరిచయం అంతా విని తన గురించి చెప్పేడు.

"నా పేరు సోమనాథయ్యలెండి. నాకు మెయిను రోడ్డులో ఓ పుస్తకాల షాపుంది. నా పెద్ద కొడుకు ఆ షాపును చూసుకుంటున్నాడు లెండి. నేను అయిదేళ్ల క్రితం ఈ ఇంటిని ప్రసాదరావు నుండి ముప్పైవేలకు కొన్నాను. ఆ సరికే అతను అప్పులో మునిగి ఉన్నాడు."

"అరెరె! మరి ప్రసాదరావుకి మంచి గవర్నమెంటు ఉద్యోగం ఉండేది కదండి. కాస్తో కూస్తో కలిగున్న వాడే కదండీ?"

"అదంతా ఓ పెద్ద కథలెండి. తెల్సుకోవాలంటే చెప్తాను."

"చెప్పండి- నాకీ సాయంత్రం వేరే పనిలేదు."

"ప్రసాదరావు మొదట్లో చాలా గౌరవంగానే బ్రతికేడు గాని తరువాత ఏం జరిగిందంటే-

* * *

"ప్రసాదరావుగారూ! ఎలాగైనా నా ఫైల్‌ని కదపించి నా పని చేసి పెట్టాలి."

"సరిలెండి- ఈ వారంలో చేసి పెడ్తా."

వదండి- అలా ఓసారి బారుకుపోదాం. ఈ సాయంత్రం మీకు వేరే పనిలేదుగా."

"బారుకా! భలేవారండి! నాకలాంటి అలవాట్లు లేవు. పైగా తాగి ఇంటికి వెళ్తే నా భార్య చీపురందుకుంటుంది."

"అలా జంకిపోతే ఎలాగండీ? పోనీ మీరు బీరు మాత్రం తీసుకోండి. నేనేదో నాకిష్టమైన విస్కీని తీసుకుంటాను."

"అదే మీవద్దండి- నాకలాంటి వంటే ఎంతో భయం."

"నేను హామీ ఇస్తున్నాను- మీకేమి కాదు.మీరింటికి వెళ్ళినా, మీ భార్య ఏమీ పసిగట్టలేదు. బీరు కోకోకోలాలా ఉంటుంది. పైగా మనకి కావల్సిన తినుబండారాలు బార్ రెస్టారెంట్‌లో దొరకుతాయి. మరేమీ సందేహించకండి. వదండి" అని ఆ ఆసామి వత్తిడి చేసేక మానసిక బలహీనత గల ప్రసాదరావు కాదనలేక, అతణ్ణి అనుసరించేడు.

బార్‌లో ఒక సీసా హేవర్డ్స్ 2000 స్ట్రాంగ్ బీర్ పుచ్చుకున్నాక ప్రసాదరావుకి బుర్ర తిమ్మెరెక్కినట్లయింది. తను భయపడ్డట్లు తెలివేమీ తప్పిపోలేదు. వీధిలో కల్లుతాగిన అలగా జనం ప్రలాపించినట్లు మాటలు మొద్దుగా, బూతుగా రావడంలేదు. ఆ విధంగా ప్రసాదరావుకి లిక్కరు భయం పోయింది. బారులో తిని, తాగి రాత్రి ఎనిమిదికి బయటపడ్డారు.

"చూసేరా ప్రసాదరావుగారూ! అనవసరంగా మీరెంతో భయపడిపోయేరు. ఏమీ కాలేదు కదూ? పైగా హేపీగా ఫీలవుతున్నారా లేదా? ఈ యుగంలో లిక్కరుకి భయపడితే ఎలాగండి? అందరూ సేవిస్తున్నదే కదా. మీరివాళ నాకు మంచి కంపెనీ ఇచ్చేరు. చాలా థాంక్స్. మీరు మరోలాగనుకోక ఈ నోటుంచండి. పిల్లలకు

ఉంది గొంతు.

"ఈ క్లీనరు వెధవకి అప్పెవడిస్తాడు నాన్నా?" అని గునుస్తూ జవాబు.

"అబద్ధాల వెధవా! నువ్వెవర్నీ డబ్బడక్క చేతులూ పుకుంటూ తిండి మెక్కడానికి ఇంటికి చేరావా? వెధవా! నీ పని చెప్తానుండు" అని ఓ దెబ్బ వేసినట్లు శబ్దం.

"నన్ను కొడ్తావా - నీకు డబ్బు తెచ్చిచ్చి సారా తెచ్చిస్తుంటే?" అని ఏడుపు, ఉక్రోషం కలిసిన స్వరం.

"మరివాళ ఎందుకు తేలేదురా? కొడతానా, చీరేస్తాను జాగ్రత్త!"

"పో తాగుబోతా! నే నింటికే మరి రాను. ఎక్కడికేనా పోయి హాయిగా క్లీనరు పని చేసుకుని బ్రతుకుతా" అని విసురుగా తలుపు తెరచి వీధిలోకి పోయేడా అబ్బాయి.

నేను గుమ్మం దగ్గరకు చేరి లోన దృశ్యాన్ని చూసి నిర్ఘాంత పోయాను. ఆ గదిలో నుండి గుప్పుమని సారా కంపు కొడుతోంది. గదిలో ఓ మూల ఓ నులక మంచం మీద ప్రసాదరావు వాలి ఉన్నాడు. పన్నెండు సంవత్సరాల క్రితం దుబ్బుగా, తెల్లగా, ఉల్లాసంగా ఉండే వ్యక్తి శల్యమై, నల్లబడి ఎంతో శ్రద్ధగా చూస్తేగాని పోల్చుకోలేనంత దీన స్థితిలో ఉన్నాడు.

కాస్త దూరంలో చేరగిలబడి అతడి భార్య కూర్చుని ఉంది. నేను వారిని ఎరిగున్న కాలంలో ఆమె అందంగా, ఆరోగ్యంగా ఎప్పుడూ చిరు నవ్వుతో ఉండేది. ఇప్పుడు దారిద్ర్యం ఆమెను వ్యాధిలా ఆక్రమించుకుని, ఆమెను చాలా హీన స్థితికి చేర్చింది. నలభై ఏళ్ళకే ఆమె జుత్తు నగం నెరిసిపోయింది. కళ్ళు లోతుకుపోయి శరీర కాంతి క్షీణించి ఆమె దేహం నగం చచ్చినట్లయింది. వారిరువురిని చూసేక నా హృదయం వారి పట్ల జాలితో నిండిపోయింది. ప్రసాదరావు మానసిక బలహీనత నాలో వేదన కలిగించింది.

నన్ను ప్రసాదరావుగాని, అతని భార్యగాని ఆ గుడ్డి లాంతరు వెలుగులో గమనించలేదు.

"మనకి వాడే ఆధారం కదండి - అట్లాంటిది వాణ్ణి కొట్టి తరిమేశారు. మరి మనం దేనికోసం బ్రతకడమండి?" ఆమె సన్నగా ఏడుస్తోంది.

"వెధవది పోతే పోనీయవే. తిరిగి తిరిగి ఆకలేస్తే వాడే వస్తాడులే."

"వాడు తిరిగొచ్చినా పెట్టడానికి ఇంట్లో ఏముంది గనుక."

"ఎప్పుడూ నీ దరిద్రం, నీ ఏడుపులున్నూ" విసుక్కున్నాడు కోపంతో.

"మరి మనకు మిగిలిందేముంది గనుక."

ప్రసాదరావుకి హఠాత్తుగా ఏదో ఆలోచన తట్టినట్లుంది. మంచం మీద లేచి కూర్చున్నాడు."

"ఒసే! ఓసారి ప్లీడరు గారింటికి పోయి ఓ పది రూపాయలు అప్పడిగితేవే. రెండు రోజులకు నాకు సరిపోతుంది."

"మరి లాభం లేదండి. అతనిప్పటికే జీతం కాక మరో నలభై రూపాయలు అప్పుగా ఇచ్చారు. ఆ పైన మరో పైసా కూడా కూడా ఇచ్చేది లేదని అతను ఖచ్చితంగా చెప్పేశారు."

"పోనీ ఏదైనా అమ్మితేవే."

"మీకేమైనా మతి పోయిందా? ఇంట్లో ఏమి మిగిలింది అమ్మడానికి? నన్ను నేను అమ్ముకుందామన్నా ఈ ఎముకల పంజరం ఎవడికి కావాలి?"



"ఏమండోయ్ శ్రీవారూ ఒంటరిగా ఆ గదిలో కూర్చుని ఏం చేస్తున్నారు?"

"గత స్మృతుల్ని నెమరు వేస్తున్నా" అని జవాబిచ్చాడు.

"మన పెళ్ళి బొమ్మలే కదా చూస్తున్నది" అని ఊపిరి పీల్చుకుంది భార్యామణి.

-సిహెచ్.లక్ష్మి

"మరి ఎలాగే - మధ్యాహ్నం నుంచి ఓ చుక్కైనా పడకుండా ఉన్నానే. నరాలు చుట్టుకుని పోతున్నాయే. చుక్క పడకపోతే చచ్చిపోతానే."

"అదే మంచి మార్గం. మనిద్దరం పోతేగాని ఈ త్రాగుడు, ఈ దరిద్రం పోవు" ప్రసాదరావు కోపంగా లేవబోయి ద్వారం వద్ద నించున్న నన్ను చూశాడు.

గదిలో నుండి గుప్పుమని సారా కంపుకొడుతోంది. గదిలో ఓ మూల ఓ నులక మంచం మీద ప్రసాదరావు వాలి ఉన్నాడు. పన్నెండు సంవత్సరాల క్రితం దుబ్బుగా, తెల్లగా, ఉల్లాసంగా ఉండే వ్యక్తి శల్యమై, నల్లబడి ఎంతో శ్రద్ధగా చూస్తేగాని పోల్చుకోలేనంత దీన స్థితిలో ఉన్నాడు.

"ఎవరూ?"

నేను గదిలోకి అడుగువేసి అన్నాను - "నేను కృష్ణమూర్తిని. నేను కుటుంబంతో పధ్నాలుగేళ్ళ క్రితం కాల్లగడ్డ వారి వీధిలో ఉంటుండేవాణ్ణి. నా భార్య పేరు కళ్యాణి. సుమారు రెండు సంవత్సరాలు మన కుటుంబాలు రెండూ చాలా సన్నిహితంగా ఉండేవి. జ్ఞాపకముందా ప్రసాదరావుగారూ! ఏమమ్మా మీకేమైనా గుర్తుందా?"

ఇరువురూ నన్ను కొన్త తేరిపార చూశారు. ఓ మూడు నిముషాలు గడిచాక వారికి కాలం కప్పిన తెరలు కాస్త తొలగి, గతం స్ఫురణకు వచ్చినట్లయింది.

"మీరప్పుడు కోపరేటివ్ ఇన్‌స్పెక్టరుగా ఉండేవారు కదూ? ఇప్పుడెక్కడుంటున్నారు?" అని గోడ వారనున్న ఓ స్టూలును చూపాడు కూర్చోమని.

"నే నిప్పుడు ఖమ్మంలో ఉంటున్నాను. ఓ కేసు దర్యాప్తులో నేనీ ఊరికి పన్నెండేళ్ళ తరువాత రావలసి వచ్చింది. నిన్న సాయంత్రానికి వచ్చాను. ఇవాళ ఆఫీసు పనైపోయింది. రేపు పొద్దున్నే తిరిగి వెళ్ళిపోతున్నాను. ఈ ఊరికిరాగానే మీరు జ్ఞప్తికి వచ్చి మిమ్మల్ని వెతుక్కుంటూ ఇలా మీ ఇంటికి వచ్చాను. ఏమమ్మా కులాసాగా ఉన్నారా?" అని యాధాలాపంగా అడిగాను.

అంతే - ఆమె రెండు చేతులతో ముఖాన్ని కప్పుకుని వెక్కి వెక్కి ఏడవనారంభించింది. ప్రసాదరావు నోరు వెళ్ళబుచ్చి నన్నలా చూస్తూ ఉండిపోయాడు.

కాస్సేపటికి ఆమె దుఃఖం నుండి తేరుకుని -

"ఏం బాగులెండి - ఏదో ఇలా చావలేక బ్రతికున్నాం. మీ భార్యా పిల్లలూ కులాసాగా ఉన్నారా?" అని హీన స్వరంతో అంది.

"ఆ! అందరూ క్షేమమేనండీ. ప్రసాదరావుగారూ! మీ రిలా దిగజారిపోవడం నాకు చాలా విచారాన్ని కలిగిస్తున్నదండీ!" అన్నాను. అతని వైపు జాలితో చూస్తూ.

ప్రసాదరావు ఏమీ మాట్లాడలేదు. తన స్వయంకృత దురవస్థకు సిగ్గుపడుతున్నాడేమోగాని తలవంచుకుని కూర్చున్నాడు. ఆమె మరేమీ మాట్లాడలేదు.

తరువాత అందరి మౌనం నాకు చాలా ఇబ్బందిగా తోచింది. మరో అయిదు నిమిషాలకు లేచి నించున్నాను.

"మరి వెళ్తానండి" అన్నాను ఇద్దరినీ ఉద్దేశించి.

ప్రసాదరావు నిద్ర నుంచి లేచిన వాడిలాగా గతుక్కుమని వణుకుతున్న కాళ్ళపై లేచాడు.

"కృష్ణమూర్తి గారూ! మీరు మరో లాగా అనుకోకపోతే ఓ పది అప్పియ్యగలరా రేపిచ్చేస్తా" నేను జేబులో నుంచి ఓ రెండు నూరు రూపాయల నోట్లను తీసి అతని చేతిలో ఉంచాను.

"మనకూ మనకూ మధ్య అప్పెందుకులెండి. వాటిని ఉంచండి. మీరేమీ తిరిగి ఇవ్వనవసరం లేదు. వెళ్తాను మరి" అని అక్కడి నుంచి కదిలేను.

ప్రసాదరావు భార్య నిర్వికారంగా చూస్తోంది. నేను గుమ్మందాటుతుంటే వినవచ్చింది.

"ఒసేస్! రెండు వందలు చూసి చాలాకాలమైందే. ఆ నాటు సారా కన్న మేక్‌డవెల్ విస్కీ సీసా పెద్దది తెచ్చి పెట్టవే. మనసారా తాగి పడుకుంటా" లాలనతో అతని మాటలు -

"సరే - ఆ డబ్బిలా ఇవ్వండి."

నేను బరువైన హృదయంతో నడచుకుంటూ ఆ ఇంటి నుంచి నేను దిగిన హొటలుకి పోయాను. ఆ మరునాటి ప్రొద్దున్నే నేను ట్రెయినెక్కి విజయవాడకు బయలుదేరాను.

ట్రెయినులో ఓ ఇద్దరు మాట్లాడుకుంటున్నారు.

"ఏమిటి స్వామి! మీ పేట చివర్న ఎవరో విషం తాగి చచ్చిపోయాడట?"

"ఆ! ఏముంది - ఆ ఇంటి యజమాని పిచ్చి తాగుబోతు. అతని భార్య ఆ ఇంటి దరిద్రాన్ని భరించలేకపోయింది. పైగా ఇద్దరూ చాళా కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అందుకే ఆ దుర్భర జీవితాన్ని మరి గడవలేక నిన్న రాత్రి విస్కీలో ఎండ్రిన్ పురుగుల మందుని కలుపుకుని ఇద్దరూ త్రాగేసి తెల్లవారేసరికి చచ్చిపడుతున్నారు. వారి దహనానికి ఆ పాకలోని ఓ స్టూలు పైన ఓ నూరు రూపాయల నోటుని పెట్టిపోయారు. మరి ఆ భార్యే ఆ విషాన్ని కలిపిందో, ఆ భర్తే ఆ పని చేసేడో లేక ఇద్దరూ ఓ ఒప్పందానికి వచ్చి ఆ విధంగా చచ్చిపోయారో తెలియదు. ఏమయితేనేం ఆ విధంగా వారి బాధలూ, కష్టాలూ నమసిపోయాయి. వారికి చావులోనే శాంతి లభించింది" అన్నాడతను.

విషాద భరిత హృదయంతో నేను నిశ్చేష్టుడనయ్యాను.

★